

# మనం
## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం | 22 | జూన్ | 2026 పేజీలు: 8


### ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో

# ఘనంగా అంతర్జాతీయ యోగ కార్యక్రమం








- ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కే.హైమావతి నేతృత్వంలో సిద్దిపేట క్రికెట్ గ్రౌండ్‌లో 12వ అంతర్జాతీయ యోగ కార్యక్రమంను నిర్వహించారు.
- ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు హాజరయ్యారు.

2



### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై

# బూత్ లెవెల్ ఏజెంట్లతో మంత్రి దామోదర్ రాజనర్సింహ అవగాహన సమావేశం

*ఆందోల్ నియోజకవర్గంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై ఆందోల్, వట్పల్లి, పుల్కల్, చౌటకూరు మండలాలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ ( బి ఎల్ ఎ)లతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని తన నివాసంలో అవగాహన సమావేశం నిర్వహించారు.*

2

### ఒత్తిడిని దూరం చేసి భావోద్వేగాలను నియంత్రిస్తూ శారీరకంగా, మానసికంగా

# దృఢంగా మార్చే దివ్యౌషధం యోగా

*అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్లో యోగా కార్యక్రమాలు నిర్వహించచడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు.*

2

ప్రతిరోజూ యోగాభ్యాసం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం, స్థితప్రజ్ఞత పెంపొందుతాయి.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్లో యోగా కార్యక్రమాలు.

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.





# ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగ కార్యక్రమం

**- ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కే.హైమావతి నేతృత్వంలో సిద్దిపేట క్రికెట్ గ్రౌండ్ లో 12 వ అంతర్జాతీయ యోగ కార్యక్రమంను నిర్వహించారు.**

**- ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు హాజరయ్యారు.**





సిద్దిపేట రిపోర్టర్, జూన్21 మనం న్యూస్: - ముఖ్య అతిథులు ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ముందుగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలకత్తాలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన సందేశాన్ని స్క్రీన్ పై ప్రదర్శించారు. అనంతరం యోగ గురువులు ఈ యోగ కార్యక్రమానికి హాజరైన వెయ్యి మందికి పైగా ప్రజలతో గంటసేపు వివిధ యోగాసనాలు వేయించారు. ఈ శుభ సందర్భంగా ముఖ్య అతిథి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ... శరీరాన్ని ప్రేమిస్తూ నిత్య యవ్వనంగా ఉండాలంటే రోజూ యోగ చేయాలని చూచించారు. పని ఒత్తిడి మూలంగా చాలామంది ఉదయం త్వరగా లేచి ఎలాంటి శారీరక వ్యాయామాలు చేయడం లేదని ఆరోగ్య సంరక్షణ కోసం తప్పనిసరిగా ఎంత పని ఒత్తిడి ఉన్న ఉదయం 5 గంటలకు లేచి యోగ చెయ్యాలన్నారు. స్ట్రాంగ్ మైండ్ ఇన్ స్ట్రాంగ్ బాడీ అని ప్రఖ్యాత తత్వవేత్త అరిస్టాటిల్ ఎప్పుడో ఆరోగ్య సంరక్షణ కోసం చెప్పాడని అన్నారు. ప్రతిరోజు యోగా చేస్తే వయస్సు ఎరిగిన శరీరక ఉత్తేజాన్ని నిలుపుకోగలమని తెలిపారు. శారీరక శ్రమ లేకపోవడం ఎప్పుడు సెల్ ఫోన్ చూడడం మూలంగా చిన్నపిల్లలలో ఒబేసిటీ పెరుగుతుందని పిల్లలకు కూడా తప్పనిసరిగా యోగ చేయించాలని, సెల్ఫోన్ కు దూరంగా ఉంచాలని సూచించారు. శరీర ఆకృతి బాగుంటే ఎదుటివారి మన పైన పాజిటివ్గా ఉంటారని, నిత్యం యోగ చేస్తూ ఆరోగ్యవంతమైన అలవాట్లను పాటిస్తూ ఉద్యోగులు అయితే రిటైర్ అయిన తర్వాత కూడా కుటుంబంతో సంతోషంగా గడిపేలా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ లాంటి రాజకీయ నాయకులు 75 సంవత్సరాల లో కూడా ఎంత స్ట్రాంగ్ గా ఉన్నారంటే నిత్యం యోగ, ఆరోగ్యవంతమైన సాత్విక ఆహారం తీసుకోవడం కారణమని చెప్పారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఋషులు అందించిన భారతదేశ అతి ప్రాచీన ఆరోగ్య కార్యక్రమం యోగ అని అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తం యోగా కార్యక్రమం విస్తృతంగా ప్రచారం పొంది ఆచరిస్తున్నారని, యోగాకు పుట్టిల్లు అయిన భారత దేశంలో దాని ప్రభావం కోల్పోకుండా ప్రజలు తప్పకుండా ఆచరించేలా యోగ కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడానికే ఈ అంతర్జాతీయ యోగ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించడం జరిగిందని తెలిపారు. నేను ప్రతిరోజు ఒక గంట యోగ చేస్తానని మీరు కూడా ప్రతిరోజు యోగాను దినచర్యగా పాటించి ఆరోగ్యంగా జీవించాలని, యోగ ప్రభావం మనసు, శరీరం, ఆత్మ ను ఉత్తేజం చేస్తుందని అన్నారు. రొటీన్ గా కాకుండా ఇష్టంగా యోగ అభ్యసనం చెయ్యాలనీ, యోగతో పాటు సాత్వికాహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని సూచించారు.







## ఒత్తిడిని దూరం చేసి భావోద్వేగాలను నియంత్రిస్తూ శారీరకంగా, మానసికంగా దృఢంగా మార్చే దివ్యౌషధం యోగా

**ప్రతిరోజూ యోగాభ్యాసం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం, స్థితప్రజ్ఞత పెంపొందుతాయి.**

**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్లో యోగా కార్యక్రమాలు.**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.**



సంగారెడ్డి , జూన్ 21 మనం న్యూస్ ప్రతినిధి : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్లో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జూన్ 21వ తేదీ ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉండే రోజుగా గుర్తింపు పొందినందున ఈ రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.

యోగం అనేది కేవలం శరీర ఆరోగ్యానికే పరిమితం కాకుండా మనస్సుపై కూడా నియంత్రణ సాధించే శాస్త్రీయ విధానమని అన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్లు, 'దృఢ సంకల్పంతో కూడిన కార్యాచరణ, చురుకైన జీవన విధానం, ఆశావహ దృక్పథం ఇవన్నీ మన అంతరంగ శక్తిని పెంపొందించే సాధనాలు' అని పేర్కొన్నారు.

యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని, ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగాభ్యాసానికి కేటాయించాలని సూచించారు. ఒత్తిడి తగ్గించడంలో, ఏకాగ్రత పెంపొందించడంలో, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పోలీసు విధులు ఒత్తిడితో కూడుకున్నవని, యోగాభ్యాసం ద్వారా విధి నిర్వహణలో మరింత చురుకుదనం, మానసిక ప్రశాంతత సాధించవచ్చని ఎస్పీ సూచించారు.



ఈ సందర్భంగా యోగా మాస్టర్లు ఆదిత్య (ఏఆర్పీసీ), శివకుమార్ (ఏఆర్పీసీ)లు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి యోగా ఆసనాలు, ధ్యానం, శ్వాసపై ధ్యాస, సూర్యనమస్కారాలు, ప్రాణాయామం తదితర యోగాభ్యాసాలను చేయించారు. వారి సేవలను జిల్లా ఎస్పీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్, ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్ఐలు అశోక్, రాజశేఖర్ రెడ్డి, డానియోల్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై బూత్ లెవెల్ ఏజెంట్లతో మంత్రి దామోదర్ రాజనర్సింహ అవగాహన సమావేశం





సంగారెడ్డి, జూన్ 21 మనం న్యూస్ ప్రతినిధి : ఆందోల్ నియోజకవర్గంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై ఆందోల్, వట్పల్లి, పుల్కల్, చౌటకూరు మండలాలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ ( బి ఎల్ ఎ)లతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని తన నివాసంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్క పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి సవరణలు చేపట్టేందుకు కృషి చేయాలని, అర్హులైన ఓటరు కూడా జాబితా నుండి తప్పిపోకుండా చూడాలని అన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్న మంత్రి , ప్రతి ఓటరులో తమ ఓటు హక్కుపై అవగాహన పెంపొందించే దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు పనిచేయాలని కోరారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై ప్రతి ఏజెంట్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, దాని ముఖ్య ఉద్దేశాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఆందోల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

**- ఆరోగ్యకరమైన శరీరం**
**- ప్రశాంతమైన మనసు**
**- సురక్షితమైన భవిష్యత్తు**
**ఈ మూడు మన జీవితానికి బలమైన పునాదులు...**



సిద్దిపేట రిపోర్టర్, జూన్21 మనం న్యూస్ : సిద్దిపేట జిల్లా మైత్రివనం క్రాంతి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉత్సాహంగా ఆసనాలు వేసిన విద్యార్థులు స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా డే నిర్వహించారు.

విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ శుభ సందర్భంగా క్రాంతి పాఠశాల ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో యోగా ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు యోగా ఆసనాలను ప్రదర్శించి యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగా ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా సాధన చేయాలని సూచించారు.

అలాగే క్రాంతి పాఠశాల కరెస్పాండెంట్, చైర్మన్ మాట్లాడుతూ, యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణను అభివృద్ధి చేస్తుందని అన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే ప్రతిరోజూ యోగా సాధాన చేయాలన్నారు. యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే జీవన విధానమని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగా చేయాలని, దానిని తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో వివిధ యోగాసనాలు చేయించి వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. యోగా చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉండటంతో పాటు మనసు ప్రశాంతంగా ఉంటుందని, ఏకాగ్రత పెరిగి చదువుపై మరింత దృష్టి సారించగలరని తెలిపారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

కోహెడ,రిపోర్టర్,:జూన్ 21 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా కోహెడ మండలం మైసంపల్లి గ్రామంలో భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాల పండుగ పోతరాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఈ పండుగలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు ప్రజలందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో విరజిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పకి డే సంపత్. కత్తెర శ్రీనివాస్. దాసరి రాజు. జూలూరు వీరేశం. వీర్ల లక్ష్మి సోమ జ్ఞానేశ్వర్. సుధా గోని రవి. యాదయ్య.పుప్పాల రమేష్. పోలో జు శంకర్. అలువోజు వెంకటాచారి. అల్వోజు శ్రీనివాస్ పకిడే రవి. గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు



# నేటి జీవన శైలి వ్యాధులకు యోగా పరిష్కారం

**- నిరంతర సాధనే ఆరోగ్య సోపానం..**
**- యోగా ఉత్సవం కాదు.. జీవితంలో భాగం...**



సిద్దిపేట రిపోర్టర్, జూన్21 మనం న్యూస్

సిద్దిపేట వ్యాస మహర్షి యోగా కేంద్రంలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రార్థనతో ఉత్సవం ప్రారంభమైంది.

రాష్ట్ర యోగ అధ్యయన పరిషత్ సభ్యులు, ప్రముఖ యోగా గురువు తోట సతీష్ అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రమాణాల మేరకు సాధకులచే యోగ ఆసనాలు , ప్రాణాయామం, ధ్యానం చేయించారు.

అనంతరం జరిగిన సమావేశంలో యోగా గురువు తోట సతీష్, సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, సీనియర్ జర్నలిస్ట్ కొమరవెల్లి అంజయ్య, సంస్కార భారతి సారథి విజయ, భారత స్వాభిమాన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రాములు, పతంజలి యోగ ప్రతినిధి అయిత అంజయ్యలు మాట్లాడుతూ

యోగ ఒక ఉత్సవం కాదని నిరంతరంగా సాధన చేస్తేనే సరైన ఫలితాలు ఉంటాయని తెలిపారు. ప్రపంచానికి భారతదేశం యోగ గురువుగా వర్ధిల్లడానికి ఇక్కడి సంస్కృతి, గురువులు కారణమని చెప్పారు. రేపటి ప్రపంచ సంక్షోభాలను అధిగమించడానికి గురువులు వృక్షాలుగా ఉండాల్సిన అవసరం అనివార్యం అన్నారు. కుల, మత ,వర్గ, లింగ, రాజకీయ, వయోభేదం లేని అద్భుత విద్య యోగా అని చెప్పారు. సిద్దిపేట యోగా రంగంలో అద్భుతాలు చేయడం వెనక వ్యాస మహర్షి యోగ సొసైటీ, సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రత్యేక కృషి ఉన్నదని వివరించారు. సిద్దిపేట యోగా క్రీడాకారులు రాష్ట్ర ,జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఆన్లైన్ లో యోగశిక్షణ ఈ కేంద్రం నుంచి జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో శిక్షణ తీసుకున్న పలువురు యోగా సాధకులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గురువులుగా, న్యాయమూర్తులుగా, చోదక శక్తులుగా వెలుగుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో యోగాను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లడానికి అన్ని వర్గాలు సహకరించాలని కోరారు.



ఉత్సవంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమారాణి, వాసవి క్లబ్ జాతీయ నేత మంకాల నవీన్, యోగ శిక్షకులు తోట సంధ్య గంగాపురం శ్రీనివాస్ ,రాజ్ కుమార్ , మంజుల తదితరులు పాల్గొన్నారు.

# నైవేద్యం ముందుగా భగవంతునికి నివేదించాకే భోజనం చేయండి

**విభీషణ్ ప్రభుజీ**



జహీరాబాద్, జూన్ 21: నైవేద్యం ముందుగా భగవంతునికి నివేదించగా మిగిలిన ఆహారమునే భుజించాలని, ఆధ్యాత్మిక చింతనగల సత్పురుషులు సర్వ పాపముల నుండి విముక్తుల వుతారని సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంది గ్రామ హరేకృష్ణ మందిరం, అక్షయ పాత్ర బాధ్యులు విభీషణ్ దాస ప్రభుజీ వ్యాఖ్యా నించారు. తమ భోగమునకే అన్నం వండుకునే వారు పాపమునే భుజిస్తారని, ఇది ఎంత మాత్రం ఆమోద యోగ్యం కాదని ఆయన చెప్పారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ వారి ఆధ్వ ర్యంలో ఆదివారంనాడు ఎస్బి హెచ్ కాలనీలోని హనుమాన్ మందిరంలో 212వ నగర సంకీర్తన వైభవోపేతంగా జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ప్రభుజీ పాల్గొని ప్రవచించారు. వైదిక సాంప్రదాయంలో, అన్నమును భగవంతుని నివేదన కోసమే అన్న దృక్పథం తోనే వండేవారని, ఆహార పదార్థాలన్నీ కొంచెం, కొంచెం ఒక పళ్ళెంలో ఉంచి, భగవంతుడిని వాటిని స్వీకరించమని శాబ్దిక లేక మానసిక ప్రార్థన చేసేవారని తెలిపారు . అలా నైవేద్యం చేసిన తరువాత, ఆ పళ్ళెంలో ఉన్న ఆహారం 'ప్రసాదం' గా పరిగణించబడుతుందని, ఆ పళ్ళెంలో, ఇంకా పాత్రలలో ఉన్న ఆహారం, భగవత్ అనుగ్రహముగా పరిగణించబడి, ఆ దృక్పథంలోనే స్వీకరించబడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇతర మత సాంప్రదాయములు కూడా ఇటువంటి ఆచారాల్ని పాటిస్తాయని, ఒక మత ఆచారంలో 'యూకారిస్ట్ ధార్మికానుష్ఠానం' ఉంది, దీనిలో బ్రెడ్డు, వైన్ లను మొదట నివేదించి పవిత్రం చేసిన తరువాతే అవి స్వీకరించబడుతాయని ఆయన పేర్కొన్నారు. ముందుగా భగవంతునికి నైవేద్యం చేయబడిన ప్రసాదం తినటం మనలను పాపములనుండి విముక్తి చేస్తుంది ఆయన చెప్పారు. ఈ ప్రకారంగా, నివేదన చేయకుండా అన్నం తినేవారు పాపులుగానే పరిగనింప బడుతారని వెల్లడించారు. మనుష్యులు జంతువులని వధించినంత కాలం, వారు ఒకరినొకరు చంపుకుంటూనే ఉంటారని, అందుకే వాటికి దూరంగా ఉండాలని సెలవిచ్చారు. ఈ సందర్భంగా భగవద్గీతలోని 3.13 శ్లోకాన్ని ఉపమానంగా సవివరంగా వివరించారు. ప్రభుపాదుల వారి ప్రార్థన గీతంతో ప్రారంభమైన సంకీర్తన నరసింహ ఆరతితో ముగిసింది. వచ్చే నెల 18న జహీరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన జగన్నాథ్ రథ యాత్రకు సంబంధించి విస్తృత ప్రచారం కల్పించవలసిందిగా భక్తులను నిర్వాహకులు కోరారు. ప్రతి ఒక్కరూ తమ స్టేటస్ లో ఇందుకు సంబందించిన పోస్టరును పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న న్యాల్ కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి



జహీరాబాద్ జూన్ 21 మనం న్యూస్: న్యాల్ కల్ మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన గౌతమ్ నిర్మించిన ఇందిరమ్మ నూతన ఇంటి గృహ ప్రవేశ వేడుకల్లో ఆ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారంనాడు నిర్వహించిన ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి తన అనుచరులతో కలిసి నేరుగా ఆ లబ్దిదారుడి నూతన ఇంటికెళ్ళి అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాల్ కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు తక్షణమే ఇంటి నిర్మాణం సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## అక్కన్నపేటలో ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవం

అక్కన్నపేట మండలం జూన్ 21 మనం న్యూస్: అక్కన్నపేట మండల కేంద్రంలో నూతనంగా పది లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన శ్రీ రామ్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును ఆదివారం ఎస్త్రు ప్రశాంత్, డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య లు ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని రాజు మాట్లాడుతూ నూతన టెక్నాలజీతో ఫ్లెక్సీ ప్రింటింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఫ్లెక్సీ ప్రింటింగ్ విషయంలో నాణ్యతలో రాజీ లేకుండా ఫ్లెక్సీ లను ప్రింటింగ్ చేయడం జరుగుతుందన్నారు. దినదినం మండల కేంద్రంలో పలు షాపులు ఏర్పాటు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కాశబోయిన వెంకటయ్య,ఎండి అక్బర్, బాపురెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ నర్సింలు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి



గజ్వేల్ జూన్ 21 మనం న్యూస్: గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామానికి చెందిన రిపోర్టర్ నర్సింలు రెండవ కుమార్తె రాగిని ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం అత్యంత విషాదకరమైన సంఘటన. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, బీఆర్ఎస్ నాయకుడు ఎన్సీ సంతోష్ గారు రిపోర్టర్ నర్సింలు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారి రాగిని అకాల మరణం కుటుంబానికి తీరని లోటని, క్షణిక ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాలను విషాదంలోకి నెట్టివేస్తాయని అన్నారు. తల్లిదండ్రుల ప్రేమ, ఆశలు, కలలను గుర్తుంచుకుని యువత ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు.

సమస్య ఎంత పెద్దదైనా దానికి పరిష్కారం ఉంటుంది, కానీ జీవితానికి ప్రత్యామ్నాయం ఉండదు. కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలి అని యువతకు సందేశం ఇచ్చారు.

నర్సింలు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, రాగిని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**- యోగా మన జీవన విధానం**

**- యోగా చేస్తే మనస్సు ప్రశాంతంగా ఉంటుంది**



**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.**

**ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీస్ ముఖ్య అతిథిగా పాల్గొని, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి స్వయంగా యోగాసనాలు వేశారు.**

సిద్దిపేట రిపోర్టర్, జూన్21 మనం న్యూస్: ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. యోగా అనేది కేవలం వ్యాయామం కాదు, అది మనిషి శరీరం, మనస్సు, ఆత్మలను ఏకం చేసే జీవన విధానం. మన శరీరం, మనస్సు, ఆలోచనలు, ఆత్మ మధ్య సమన్వయం సాధించడమే యోగా ప్రధాన లక్ష్యం.




నిరంతరం ఒత్తిడితో కూడిన విధులను నిర్వహించే పోలీస్ సిబ్బందికి యోగా ఒక అద్భుతమైన ఔషధమని కొనియాడారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమె తెలిపారు.

'ఆరోగ్యకరమైన పోలీస్ బలగమే సురక్షితమైన సమాజానికి పునాది' అని సీపీ ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణలో సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని, అందుకోసం యోగాను నిత్య జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ ప్రత్యేక యోగా సెషన్లో కమిషనరేట్ పరిధిలోని అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ ఏసిపి నర్సింలు, పోలీస్ అధికారులు, మహిళా పోలీసులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆర్ట్ ఆఫ్ లివింగ్ నిపుణుల పర్యవేక్షణలో వివిధ రకాల ఆసనాలు, ప్రాణాయామం సాధన చేశారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బాలసదన్లో యోగా కార్యక్రమం

**ఉచిత న్యాయ సహాయంపై అవగాహన కల్పించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ**

సంగారెడ్డి, జూన్ 21 మనం న్యూస్ ప్రతినిధి :-- అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి బాలసదన్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య హాజరై యోగా ప్రాముఖ్యతపై విద్యార్థులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని, ఒత్తిడిని తగ్గించుకుని శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. అనంతరం బాలసదన్లోని పిల్లల సంక్షేమంపై ఆమె ప్రత్యేకంగా దృష్టి సారించారు. బాలసదన్లో ఉన్న పిల్లల పూర్తి బాధ్యత అధికారులదేనని పేర్కొంటూ, వారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్య సేవలు, భద్రత కల్పించాలని సిబ్బందికి సూచించారు. పిల్లలకు రుచికరమైన, పౌష్టికాహారం అందించడంతో పాటు వారిని సొంత పిల్లలుగా భావించి ప్రేమాభి మానాలతో చూసుకోవాలని సూచించారు. న్యాయ పరమైన సమస్యలు ఎదుర్కొంటున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. అవసరమైన వారు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో బాలసదన్ విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలను అభ్యసించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ సుకుమార్, సీడీపీఓ రత్నం, బాలసదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పతంజలి యోగ సమితి అధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం



సిద్దిపేట, జూన్ 21 మనం న్యూస్ : పతంజలి యోగ సమితి, గజ్వేల్ శాఖ అధ్వర్యంలో స్థానిక బాలుర ఎస్సీ మరియు బిసి బాలుర హాస్టల్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆకుల నరేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతంజలి మహర్షి ప్రపంచ మానవాళికి అందించిన గొప్ప వరం యోగ శాస్త్రం అనీ, ప్రతి నిత్యం యోగ అభ్యాసం ద్వారా మనిషి శారీరకంగా, మానసికంగా, సామాజికంగా, ధార్మికంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత వ్యక్తిగా ఎదుగుతాడని తెలియజేశారు. మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి 2014 సెప్టెంబర్ 17 వ తేదీన ఐక్య రాజ్య సమితి లో ప్రపంచ వ్యాప్తంగా జూన్ 22 నాడు అంతర్జాతీయ యోగ దినోత్సవం జరుపాలని ప్రతిపాదన చేశారు. ఐ. రా. స. లోని 193 మంది ప్రతినిధులలో 175 మంది మద్దతు తెలిపి తీర్మానం ఆమోదించారు.

జూన్ 21 న ఉత్తరార్ధగోళంలో అత్యంత పగటి సమయం ఉంటుంది. 2015 జూన్ 21 రోజు మొట్ట మొదటి అంతర్జాతీయ యోగ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. యోగాచార్య వంగాల రంగాచారి అధ్వర్యంలో కామన్ యోగ ప్రొటోకాల్ ప్రకారం యోగ సాధన నిర్వహించడం జరిగింది. బాల యోగ సాధకుడు కడారి అఖిలేష్ మరియు చిలివేరి జనార్దన్ ప్రదర్శించిన కఠిన ఆసనాలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి సభ్యులు కడారి నరేంద్ర, మనీష, చిలివేరి జనార్దన్, గడ్డమీది నాగభూషణం, దొంతుల ఆనంద్, కుడిక్యాల రాములు, చిలివేరి బలరాం,వుప్పల మధుసూదన్, హిస్టల్ వార్డెన్స్ పోశాద్రి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా కోర్టు భవనంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

సిద్దిపేట, జూన్ 21 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, సిద్దిపేట జిల్లా కోర్టు భవనంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు యోగాకు కేటాయిస్తే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలం. 'యోగ చేస్తే రోగం దూరం' అనే నినాదాన్ని మన జీవితంలో ఆచరణలో పెట్టుకుందాం. ఈ కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి వై. జయ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా ప్రాముఖ్యతను, దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను అధికారులు, సిబ్బందికి వివరించారు.సిద్దిపేట జిల్లా కోర్టులో జరిగిన యోగా దినోత్సవానికి సంబంధించిన ముఖ్యమైన ముఖ్యాంశాలు:- కార్యక్రమ నిర్వాహకులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఛైర్ పర్సన్ కె. సాయిరమాదేవి ఆదేశాల




మేరకు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (డి ఎల్ ఎస్ ఏ), సిద్దిపేట ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా వై. జయ ప్రసాద్ (అడిషనల్ డిస్ట్రిక్ట్,సెషన్స్ జడ్జి మరియు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి) హాజరయ్యారు. యోగా శిక్షణ: ప్రముఖ యోగ గురువు నర్మద (సిద్దిపేట) న్యాయమూర్తులు, న్యాయవాదులకు మరియు కోర్టు సిబ్బందికి పలు ఆసనాలు, ప్రాణాయామం నేర్పించారు. జడ్జి సందేశం నిత్య జీవితంలో ప్రతి



ఒక్కరూ కొంత సమయం యోగాకు కేటాయించాలని, దీని ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయని వై. జయ ప్రసాద్ సూచించారు. సిద్దిపేట జిల్లా న్యాయస్థానం అధికారిక పోర్టల్ ద్వారా మరిన్ని వివరాలను తెలుసుకోవచ్చు. అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026 న్యూస్ 18 కథనం ప్రకారం 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' అనే ప్రత్యేక థీమ్ తో నిర్వహించారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ కార్యక్రమం

గజ్వేల్ జూన్ 21 మనం న్యూస్: వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్,వాసవి యూత్ క్లబ్,వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ సీనియర్ నాయకులు రేణుకుంట శ్రీనివాస్,గంప కృష్ణమూర్తి,చింత రాజేంద్ర ప్రసాద్, మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవా అని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కేవలం ఆర్యవైశ్యులు దాదాపు లక్షకు పైగా సభ్యత్వం కలిగి ఉన్న వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ద్వారా అన్ని కులాల వారికి సహాయ సహకారాలు అందిస్తుందని గజ్వేల్ ప్రాంతంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ జగ్గయ్యగారి శేఖర్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సభ్యులు విశేష సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు అనంతరం నాచారం దేవస్థానం డైరెక్టర్ వాసవి క్లబ్ జోన్ చైర్మన్



జగ్గయ్య గారి శేఖర్ మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం వాసవి క్లబ్ అని ,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ అనే కార్యక్రమం ద్వారా గోశాలలో గోవులకు దానా సమర్పించి,మొక్కలు నాటి, రక్తదానం చేసేవారి పేర్లు నమోదు చేసుకుని అనంతరం కస్తూరిబా బాలికల పాఠశాలలో మెడికల్ కిట్స్ అందజేసి ఉత్తమ ప్రతిబ కనబరిచిన వారిని సన్మానించడం జరిగిందని, అలాగే రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో



సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో మరియాల శ్రీనివాస్, సిద్ది రామచంద్రం,ఉప్పల కృష్ణమూర్తి,కాశీనాథ్,గంగిశెట్టి ఉమేష్,గంగ రమేష్,కైలాస ప్రశాంత్,నితీష్,రామారం రమేష్, విక్రాంత్, గందే సంతోష్,సిరిపురం సత్యనారాయణ,తెరాల రాజు, ఉప్పల చంద్రశేఖర్,వాసవి వనిత క్లబ్ సభ్యులు జగ్గయ్యగారి లత,సరిత, చంద్ర కళ,వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు బంద్‌కి పిలుపునిచ్చింది

**– ఏబీవీపీ హుస్నాబాద్ నగర కార్యదర్శి బత్తుల రాజు**

హుస్నాబాద్,రిపోర్టర్ :జూన్ 21 మనం న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమవేశాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ హుస్నాబాద్ నగర కార్యదర్శి బత్తుల రాజు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్ర చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఆర్థిక దోపిడీకి కొమ్ముకాస్తున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ కు ఏబీవీపీ పిలుపునిచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో 27,000ల ప్రభుత్వ స్కూళ్లలో 23,000ల స్కూళ్లను ఎత్తివేసి మూడు లేదా నాలుగు మండలాలకి కలిపి ఒకటే తెలంగాణ పబ్లిక్ స్కూల్ లేదా ఇంటిగ్రేటెడ్ పేరుతో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేసి




గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేయాలనే ముఖ్యమంత్రి ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలి, ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో విచ్చలవిడి ఫీజుల దోపిడిని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించే విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఖాళీగా ఉన్న, ఎంఈఓ, డిఇఓపోస్టులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, దయనీయ స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని, గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించి, ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, నెప్పి 2020 ని అమలు చేయాలని, ప్రైవేట్ స్కూల్ మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్,యూనిఫామ్స్ విక్రయాలను నిషేధించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఐడి కన్వీనర్ చరన్ మిషన్ సాహసి కన్వీనర్ అశ్విని మిషన్ సాహసి కో కన్వీనర్ ప్రసన్న.శ్రావణ్. జస్వంత్. కార్తీక్. రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# స్త్రీ శక్తి నియంత్రణలోనే పంచ భూతాలు


**బ్రహ్మశ్రీ మల్లంపల్లి మల్లికార్జున శర్మ**

జహీరాబాద్ జూన్ 21 మనం న్యూస్: స్త్రీ శక్తి నియంత్రణలోనే పంచభూతాలైన అగ్ని, వాయువు, నీరు, భూమి ఆకాశాలు అదు పులో ఉన్నాయని ప్రముఖ ప్రవచన కర్త బ్రహ్మశ్రీ మల్లంపల్లి మల్లికార్జున శర్మ వ్యాఖ్యా నించారు. స్థానిక భవాని మందిరంలో శ్రీ లలితా జ్ఞాన యజ్ఞ ప్రవచనంలో భాగంగా రెండవ రోజు ఆయన భక్తులను ఉద్దేశించి ప్రవచించారు. స్త్రీమూర్తి సర్వ జీవరాసులన్నిటికీ ఆది దేవతగా కొలువబడుతుందని చెప్పారు. దేవాలయ నిర్మాణం, వైదిక ఆచారాలు, పూజ విధానం అన్నీ ప్రకృతికి అనుగుణంగానే ఉంటాయని సెలవిచ్చారు. హైందవ సంప్రదాయానికి అనుగుణంగా ఉంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు విరివిగా



నిర్వహించాలని ఆయన నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ మంకాల్ సుభాష్ గుప్తా, అజయ్ దత్ న్యాల్ కల్ కర్, జి రాజ్ గోపాల్, డి సుధాకర్, మహేందర్ గోడకే, పొట్పల్లి శ్రీనివాస్, కె విజయ్ కుమార్, జి పాండయ్యా, మాణయ్య ముదిరాజ్ అడ్వకేట్, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ శ్రీసరస్వతి శిశు మందిర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



హుస్నాబాద్,రిపోర్టర్ : జూన్ 21 మనం న్యూస్: శ్రీ సరస్వతి శిశు మందిర్ హుస్నాబాద్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ ఆసనాలు ప్రాణాయామం, సూర్యనమస్కారాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో 17వ వార్డ్ కౌన్సిలర్ గాదపాక రవీందర్ చేతుల మీదుగా దీపారాధనతో మొదలయింది యోగాతో ఆరోగ్యం - ఆరోగ్యం ఆనందం సూర్య నమస్కారం చేయడం వల్ల శరీరం ఎంతో దృఢంగా ఆరోగ్యంగా ఉంటుందని గాదపాక రవీందర్ పేర్కొన్నారు శరీరానికి ఎంతో ఉత్తమమైన కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించి ఆరోగ్యంగా ఉండాలని ఆదేశించారు. యోగా చేయడానికి వయసుతో ఎలాంటి సంబంధం లేదని ప్రతి ఒక్కరు యోగాను తమ నిత్యం జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య మహాభాగ్యంగా అనే నినాదానికి తగ్గట్టుగా ప్రజలందరూ చైతన్య పరచుకోవాలని సూచించారు. ఇందులో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్ సమితి సభ్యులు పోతుగంటి వెంకటరెడ్డి ప్రధానాచార్య పాలారం శ్రీలత ఆచార్య శ్రీరామ్ , విద్యార్థి అఖిల పాల్గొనడం జరిగింది.





# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయుత

**అక్కన్నపేట మండలం జూన్**

21 మనం న్యూస్ : అక్కన్నపేట మండలంలోని (జె) పోతారం నీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందినవారు చామంతుల రాజు అనే వ్యక్తి అకాల మరణం చెందడం జరిగింది మృతుడి కుటుంబానికి బియ్యం ఆర్థిక సహాయం అందజేత తో విషయం తెలుసుకున్న ఉపసర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు శిక రాములు ఆధ్వర్యంలో ఒక క్వింటల్ బియ్యం అందజేశారు కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కరివేద నరేందర్ రెడ్డి చిర్రం తిరుపతి యాదవ్ మాజీ ఉప సర్పంచ్ రంగు యాదగిరి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు ఈ లాంటి శోకసంద్రసమయం లో వారి కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఎవరు పుడ్చలేరు అని గ్రామ ప్రజలు గత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.





# కోర్టు ఆవరణలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

జహీరాబాద్ జూన్ 21 మనం న్యూస్: జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఆదివారంనాడు స్థానిక కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక కోర్టు సీనియర్ సివిల్ జడ్జీ, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ జి కవిత దేవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ బ్లెస్సి, కోర్టు సిబ్బంది, న్యాయవాదులతో కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ అనునిత్యం యోగా చేస్తూ తమ,తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. యోగా వలన ఆరోగ్యంతో పాటు మానసిక వొత్తిడి తగ్గుదల సాధ్యమవుతుందని వారన్నారు. ప్రతిఒక్కరు తప్పకుండా ప్రతిరోజు యోగా చేయాలని వారు సూచించారు. అందరూ యోగా సనాలు చేశారు. ఈ కార్యక్ర మంలో ఏజిపి దత్తాత్రేయరెడ్డి, సీనియర్ న్యాయవాదులు గోపాల్, మానెన్న, జూనియర్ న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ఆర్మీ భారత్ ఏక్తా మిషన్









జహీరాబాద్ జూన్ 21 మనం న్యూస్: భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) సంగారెడ్డి జిల్లా జహీరా బాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల కమిటీ సభ్యులను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్ధూ రావణ్ పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆత్మ గౌరవ ప్రతీక డాక్టరు బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా బోధించు, సమీకరించు, పోరాడు, అనే నినాదాలతో భీమ్ ఆర్మీ ముందడుగు వేస్తోందని ఆయన చెప్పారు. జహీరాబాద్ పట్టణంలోని ఇంద్రప్రస్థానం కాలనీ భీమ్ ఆర్మీ కార్యాలయం (ఆఫీస్) లో ఆదివారంనాడు నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వ్యక్తులను కాదు భావజాలాలను అనుసరించండని, భావజాలం ఉన్న వ్యక్తి చైతన్య పరుస్తూనే ఉంటాడని అన్నారు ప్రజా సమస్యలపై పోరాడుతూ డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధననే తమ లక్ష్యంగా భావించి అనుదినం ప్రజలను మేల్కొల్పుతూ రాజ్యాధికారం దిశగా ప్రజలను చైతన్య వంతులుగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ప్రజల గొంతుకి తన గొంతుకగా సాగిన అలుపెరుగని ప్రయాణం కొనసాగిస్తున్నారని ఆయన చెప్పారు. గడపగడపకు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు కొనసాగిస్తామని ప్రకటించారు. జహీరాబాద్ పట్టణంలో నీలి జెండా ఎగరవేయాలని ఆకాంక్షిస్తూ మండలాల్లో నూతన కమిటీలు వేయడం జరిగిందని వెల్లడించారు. ఝరాసంగం మండల ఇంచార్జీగా బి బాబు, కో-ఆర్డినేటరుగా గౌతం కృష్ణ, మహిళా వింగ్ కన్వీనరుగా సంజన, కమిటీ సభ్యులుగా పలువురిని నియమించామని వివరించారు.ఈ సమావేశంలో నిర్వహించి విజయవంతం చేసిన ప్రతి ఒక్క బహుజన బంధు వులకు సిద్ధు రావణ్ ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా నియమితులైన భీమ్ ఆర్మీ సభ్యులను కౌగిలించుకుని, శాలువాలు వేసి, ఘనంగా సన్మానించి, సిద్ధూ రావణ్ ప్రత్యేకించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా విద్యుత్తు శాఖ అధికారిని కలిసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ జూన్ 21 మనం న్యూస్: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గల టీజీఎస్ పిడిసిఎల్ కార్యాల యంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ ను శనివారంనాడు నేరుగా అతని కార్యాలయంలో కలిసి జహీరాబాద్ నియోజవర్గంలో ఎలెక్ట్రిక్ పోల్స్ రెవల్యూషన్ గురించి జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు కలవడం జరిగింది. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కేఎంఆర్ మాట్లాడుతూ పస్తాపూర్ నుండి కుప్పానగర్ రోడ్డు కిలోమీటరు 12/6 నుండి 14/6 వరకు (కిలోమీటర్ 13/1200 నుండి 14/6 పరిధిలో పనులు) అభివృద్ధి పనులకు సీఆర్ఎఫ్ పథకం కింద జీఓ ఆర్టీ నెంబరు 136 గత 28.04.2022 ద్వారా నిధులు మంజూరయ్యాయని తెలియ జేశారు. ఈ పనులను 2023 సంవత్సరంలో 'మెసర్స్ బాలాజీ హాట్ మిక్స్ కంపెనీ' అనే ఏజెన్సీకి అప్పగించడం జరిగింది. ఈ పనులు ప్రస్తుతం సంగారెడ్డి డివిజన్ ఆర్ అండ్ బి (రోడ్లు, భవనాల శాఖ) పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రతిపాదిత రహదారి సరిహద్దుల్లో (రోడ్ అలైమెంట్) పలు విద్యుత్తు స్తంభాలు వస్తున్నాయని, వాటిని అక్కడి నుండి మార్చడం (షిఫ్టింగ్) ఎంతో అవసరమని గమనించడమైనది అని.

అంతేకాకుండా, గతంలో చేసిన అభ్యర్థన మేరకు ఝరాసంగం మండలానికి చెందిన టీజీఎస్ పిడిసిఎల్ అధికారులు విద్యుత్తు లైన్ల మార్పిడి కోసం రూ. 88.47 లక్షల అంచనా వ్యయంతో కూడిన నివేదికను (ఎస్టిమేట్ నంబరు వై- 2023-90-04-12-01-022) సమర్పించారు. అయితే, ఇప్పటివరకు ఆ స్తంభాలను మార్చడం జరగలేదని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు భరోసానిచ్చారు. కావున పైన పేర్కొన్న అంచనా వ్యయం (ఎస్టిమేట్) చాలా ఎక్కువగా ఉన్నందున, సాధ్యమైనంత మేరకు ఆ అంచనాను పునఃపరిశీలించి, పునఃసమీక్షించాలని (రీవ్యా ల్యూట్) సవరించిన అంచనా వివరాలను వీలైనంత త్వరగా అందించాలని, ఇటీవల కొత్తూరు (బి) గ్రామంలో పర్యటనలో భాగంగా గ్రామస్తులు ఎలెక్ట్రిక్ ఐరెన్ పోల్స్ విషయం తమ దృష్టికి తీసుకోరావడం జరిగిందని ఎమ్మెల్యే కేఎంఆర్ అధికారులకు సవివరంగా వివరించారు. గ్రామంలో వర్షాల కారణంగా ఐరెన్ పోల్స్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశమున్నందున వాటిని వెంటనే మార్చాలని, స్థానికులు చెప్పిన అంశాన్ని ఎమ్మెల్యే ఒక వినతి పత్రాన్ని అందజేశారు.

# ప్రొఫెసర్ జయశంకర్ మేధోబలంగా నిలిచిన మహానీయుడు

**ఘనంగా జరుపుకున్న తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ వర్ధంతి, నివాళులర్పించిన వై నరోత్తం**



జహీరాబాద్ జూన్ 21 మనం న్యూస్: తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మేధోబలంగా నిలిచిన మహనీ యుడని జహీరాబాద్ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ వై నరోత్తం అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కులు, నీళ్ళు, నిధులు, నియామకాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ అని ఆయన చెప్పారు. ఆదివారం నాడు మండల కేంద్రమైన కోహిర్ పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సభ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కులు, నీళ్లు, నిధులు, నియామకాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ అని, ప్రత్యేక తెలంగాణ సాధనే తన జీవిత లక్ష్యంగా భావించి చివరి శ్వాస వరకు ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించారని ఆయన గుర్తు చేశారు. జయశంకర్ సార్ ఆలోచనలు, త్యాగం, అంకితభావం తెలంగాణ సమాజానికి చిరస్థాయిగా స్ఫూర్తిగా నిలుస్తాయని ఆయన చెప్పారు. నేటి తరాలు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువలేరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు షికారి గోపాల్ ముదిరాజ్, నర్సిములు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# నీట్-యూజీ 2026 పరీక్ష దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.**

సంగారెడ్డి జూన్ 21 మనం న్యూస్ ప్రతినిధి : నీట్-యూజీ 2026 పరీక్ష సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ తారా డిగ్రీ కళాశాల, సంగారెడ్డి; కేంద్రీయ విద్యాలయం (ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ); జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సంగారెడ్డి (బాలుర); జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సంగారెడ్డి (బాలికల); జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోతిరెడ్డిపల్లి; ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల; ప్రభుత్వ మహిళల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ సందర్శించి అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లను తెరవడానికి అనుమతి లేదని తెలిపారు. అలాగే సెక్షన్-163 బీఎన్ఎస్ఎస్ (సెక్షన్-144 సీఆర్పీసీ) అమల్లో ఉంటుందని, గుంపులు గుంపులుగా తిరగడం నిషేధమని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయని, ఎలాంటి కమ్యూనికేషన్ సిగ్నల్స్ అందకుండా జామర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో



పారదర్శకత, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

తప్పుడు వార్తలు, వదంతులు (రూమర్స్) ప్రచారం చేసి పరీక్షల ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాపై జిల్లా పోలీసు కార్యాలయం ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే తప్పుడు వార్తలు, నిర్ధారణ లేని ఫార్వర్డ్ సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తప్పుడు సందేశాలను వ్యాప్తి చేస్తే సంబంధిత వ్యక్తులతో పాటు గ్రూప్ అడ్మిన్లు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.





# హుస్నాబాద్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



హుస్నాబాద్, రిపోర్టర్ : జూన్ 21 మనం న్యూస్ : హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై మున్సిపల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్  ముఖ్య అతిథిగా పాల్గొని, స్వయంగా యోగాసనాలు వేశారు.

సూర్య నమస్కారాలు చేయడం వల్ల శరీరం ఎంతో దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. సూర్య నమస్కారాలు మానవ శరీరానికి ఎంతో ఉత్తమమైనవని కొనియాడారు.

పట్టణ కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు సూర్య నమస్కారాల భంగిమల (స్టాచ్యూస్) ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి 'ఆరోగ్య హుస్నాబాద్ - ఆరోగ్య భారత్' నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

యోగా మాస్టర్ అనిత  అందరినీ మోటివేట్ చేస్తూ, ఆసనాలను చక్కగా వేయించడాన్ని అభినందించారు.

యోగా చేయడానికి వయసుతో ఎలాంటి సంబంధం లేదని, ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే నినాదానికి తగ్గట్టుగా హుస్నాబాద్లో జరిగిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి చైతన్యాన్ని నింపింది.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**– డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్**





ఝరాసంగం. జూన్. 21.మనం. న్యూస్:యోగాభ్యాసం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తాయని తెలుగు రాష్ట్రాల మహామండలేశ్వర్, సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్లోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆశ్రమ వేద పాఠశాల విద్యార్థులతో కలిసి ఆయన యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా  ఆయన మాట్లాడుతూ... యోగం భారతీయ ఋషుల మహోన్నత వారసత్వమని, ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా శరీరం ఆరోగ్యవంతంగా, మనస్సు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఒత్తిడి, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ యోగాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. ఆశ్రమ నిర్వాహకులు, వేద పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# ఘనంగా యోగా డే

చౌటకూర్ జూన్ 21 (మనం న్యూస్) ఉమ్మడి పుల్కల్ మండలంలో యోగా డేను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులతో ఉపాధ్యాయులు యోగాసాలు చేయించారు. మండల కేంద్రమైన చౌటకూర్ జిల్లా ప్రజా పరిషతు ఉన్నత పాఠశాలలో ఎన్సీసీ అధికారి భాస్కర్ అధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల క్రీడా మైదానంలో యోగాసనాలు చేశారు. ప్రతీ రోజు యోగ చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మరింతగా మెరుగుపడుతుందన్నారు. ఉదయం 5 గంటలకే నిద్రలేచి యోగ సాధన చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగాతో ఆరోగ్యంతో పాటు మెదడు చురుకుగా పనిచేసి చదువుల్లో బాగా రాణించేలా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యయులు రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొంగ్లూరులో అధిక ధరలకు యూరియా విక్రయం

**దుకాణం మూయించిన రైతులు**

పుల్కల్ జూన్ 21 (మనం న్యూస్) పుల్కల్ మండలం గొంగ్లూరు గ్రామంలో యూరియా అధిక ధరలకువిక్రయిస్తున్నారంటూ ఆదివారం రైతులు ఆందోళన చేపట్టారు. గ్రామంలో డీసీఎంఎస్ అధ్వర్యంలో రైతు సేవా కేంద్రంలో రసాయన ఎరువుల దుకాణాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల ఈ దుకాణానికి యూరియా బస్తాల లోడు వచ్చిన విషయం తెలుసుకున్న రైతులు గొంగ్లూరు గ్రామానికి




చేరుకున్నారు. ప్రభుత్వం రూ.283లు విక్రయించాల్సి ఉండగా, రూ.300 వరకు విక్రయిస్తున్నారం టూ ఆందోళనకు దిగారు. నిర్వహకులు రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ తాము రూ.300లకే విక్రయిస్తామని ఎవరికీ చెప్పుకోండంటూ ఇష్టానుసారంగా వ్యవహరించారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణం అద్దె, లారీ కిరాయి ఎక్కడి నుండి చెల్లించాలని, ప్రభుత్వ ధర తీసుకుంటే తమపై అదనపు భారం పడుతుందంటూ నిర్వహకులు పేర్కొంటున్నారు. దుకాణం ఏర్పాటయినప్పటి నుండి ప్రభుత్వ ధరకంటే అదనంగా రూ.15లకు యూరియా, ఇతర డీఏపీ ఎరువులను విక్రయిస్తున్నామని, ఇందులో భాగంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే అదనంగా వసూలు చేస్తున్నామని దుకాణ నిర్వహకులు అంగీకరించారు. ఈ విషయమై పలువురు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, డీసీఎంఎస్ అధికారులకు పిర్యాదు చేశారు. రైతులు మూకుమ్మడిగా ఆందోళన చేపట్టి దుకాణాన్ని మూసి వేయించారు.

# ఆదర్శ విద్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





జహీరాబాద్ జూన్ 21 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ ఆదర్శ విద్యాల యంలో ఆదివారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి యోగ సాధన చేసి, యోగ యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ మున్సిపల్ ఛైర్మన్ మొహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ యోగ కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే జీవన విధానమని తెలిపారు. నిత్యజీవితంలో యోగను భాగంగా చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన కోరారు. అలాగే జహీరాబాద్ పట్టణంలోని ముఖీం బాగ్ ప్రాంతంలో గత గురువారం నుంచి ప్రారంభమైన త్రివేణివనం -పారెస్ట్ ఏకో పార్కును కూడా జహీరాబాద్ ప్రాంత ప్రజలు సందర్శించి, దానిలో యోగాతో పాటు వాకింగ్, సైక్లింగ్ వంటి ఎన్నో సౌకర్యాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ కమిషనరు జి. ప్రభాకర్, స్థానిక డిఎస్ పి బానోత్ సైదా నాయక్, పట్టణ సీఐ ఎస్ శివలింగం, పట్టణ ఎస్ఐ లవ కుమార్,శంకర్ పటేల్, ఆదర్శ విద్యాలయ కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్, పోలీసు శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన యోగ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, పాల్గొన్న వారందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ జాతిపితకు ఘనంగా నివాళులు

**ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు చాటాలి**

**సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు**

**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు...**

**- తెలంగాణ ప్రజల ఆత్మాభిమానం**

**- తెలంగాణ ప్రాంత అస్తిత్వం**

**- తెలంగాణ ఎదుర్కొన్న అణిచివేతల**

**- తెలంగాణ చవిచూసిన అసమానతల**

**- తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత**

**అద్భుతంగా చాటిచెప్పిన అసామాన్యులు ప్రొఫెసర్ జయశంకర్**



సిద్దిపేట రిపోర్టర్, జూన్21 మనం న్యూస్: సిద్దిపేట:రాష్ట్ర సాధనలో చూపిన ఐక్యతను భవిష్యత్ తరానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు.ఆదివారం తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ 15వ వర్ధంతి పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక జయశంకర్ మినీ స్టేడియంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు,బహుజన సంఘం నాయకులు లింగాల బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాల కాలం పాటు అన్ని వర్గాల వారు అణచివేతకు గురయ్యారని ఆర్థిక,సామాజిక, రాజకీయ అసమానతల వల్ల ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తప్పనిసరి అని మలిదశ ఉద్యమం నుంచి తొలి దశ ఉద్యమం వరకు అదే ఉద్యమ స్ఫూర్తిని అలాగే కొనసాగించారు జయశంకర్ సార్.విద్యార్థి దశ నుంచి మొదలుకొని ముదిమి వయసు వరకు కొద్ది రోజుల్లో రాష్ట్రం సిద్ధిస్తుందనగా వారు తనువు చాలించి వారి లక్ష సాధనను మనకు అప్పగించి అనంతలోకాలకు వెళ్లిపోయారు.అంతటి మహత్తరమైన బాధ్యతను సమర్ధవంతంగా మోసి రాష్ట్ర సాధనలో ఎంతో ముందు ఉన్న మనం ప్రత్యేక రాష్ట్రంలో ఐకమత్యాన్ని కోల్పోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూనే ప్రస్తుతం సాటి పౌరుల పట్ల సోదర భావంతో వ్యవహరిస్తూ భవిష్యత్ తరానికి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని,ఐక్యతను చాటి చెప్పాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.

# హుగ్గెల్లిలో ఘనంగా 177వ పల్లె సంకీర్తన



జహీరాబాద్ జూన్ 21 మనం న్యూస్: జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలో ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ వారి ఆధ్వర్యంలో ఆదివారంనాడు 177వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. స్థానిక హనుమాన్ మందిరం నుండి హరేకృష్ణ మహామంత్రాన్ని జపిస్తూ, శ్రీ కృష్ణ కీర్తనలు పాడుతూ శోభాయాత్ర నిర్వహించారు. వచ్చే నెల 26వ తేదిన గ్రామంలో నిర్వహించనున్న జగన్నాథ్ రథ యాత్ర ఏర్పాట్లపై గ్రామస్థులతో సమావేశమై కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

# మూడవరోజూ కొనసాగిన శ్రీ లలితా జ్ఞాన యజ్ఞ ప్రవచనం



జహీరాబాద్ జూన్ 21 మనం న్యూస్: శ్రీ లలితా జ్ఞాన యజ్ఞ కమిటీ ఆహ్వానం మేరకు జహీరాబాద్ పట్టణంలోని భవాని మందిరంలో ఈ నెల 19 నుండి ప్రారంభమైన ప్రవచన కార్యక్రమం ఆద్యంతం ఆధ్యాత్మిక పర్వంగా కొనసాగు తోంది. ప్రముఖ ప్రవచన కర్త బ్రహ్మశ్రీ మల్లంపల్లి మల్లికార్జున శర్మ శ్రీ లలితా సహస్ర నామావళి విశిష్టత, పారాయణ పఠన విధానం పై విస్తృత అవగాహన కల్పిస్తూ సోదాహరణంగా వివరిస్తూ తనదైన శైలిలో ప్రవచిస్తున్నారు. కుటుంబ వ్యవస్థ, స్త్రీ పాత్ర పై ఆదివారం జరిగిన ప్రవచనంలో విశదీకరించారు. అమ్మవారి అలంకరణ, సౌందర్య శోభ గురించి వివరిస్తూ మహిళలు సర్వదా అలంకార భూశితులై ఉండాలని సూచించారు. కల్యాణ ముహూర్తానికే వివాహం జరిపించాలని, వధూవరుల జాతకం ప్రకారం నిర్ధారించిన సమయానికే వివాహం జరిపించడం ద్వారా నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మహేందర్ గోడకే, పొట్పల్లి శ్రీనివాస్, దాచేపల్లి సుధాకర్, కల్వ మోహన్, బెజగం సుప్రియ, బడంపేట్ రేఖ, రాజేశ్వరి, పార్వతి, నిర్మల, లీలావతి, కె లీలావతి, మనీషా, ఎన్నం ప్రభాకర్, స్వరూప ఎన్నం, రఘు ఎన్నం, సందీప్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

# ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ



జహీరాబాద్ జూన్ 21 మనం న్యూస్: జహీరాబాద్ మండలం ఆనెగుంట గ్రామంలో ఆదివారం నాడు జరిగిన శేరి రవి కూతురు స్పందన నాయకుని రవీందర్ కుమారుడు ఆకాష్ ల ఎంగేజ్మెంట్ వేడుకల్లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ కురుమ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల సర్పంచులు మశ్చందర్, అరుణ్ కుమార్, కౌన్సిలరు పెద్దబాయి మహిపాల్ యాదవ్, మాజీ సర్పంచులు చిన్నా రెడ్డి ,జగదీశ్ , కరుణ్ రాజ్ , నాయకులు రాజా రమేష్ శేరి, రాములు, నాగన్ ఖేరి కిష్టయ్య , శ్రీకాంత్ రెడ్డి , మహేష్ రెడ్డి , రవి తదితరులు పాల్గొన్నారు.